క్లుప్తంగా

ఘనంగా శతఘటాభిషేకం



జల బిందెలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఇందులో భాగంగా చివరి రోజున శతఘటాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నుంచి బిందెలతో నీటిని తీసుకుని ప్రదర్శనగా మార్కండేయ దేవాలయానికి వెళ్లారు. అనంతరం అభిషేకం చేశారు. అదే విధంగా రథోత్సవంలో భాగంగా శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనాఋషి స్వామిల ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోశిక నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి గోశిక బావనాఋషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత ఉన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు పుట్టపాక గ్రామాల్లో ఆదివారం భద్రావతి–భావనాఋషిల రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పుట్టపాక గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులుపాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

ఆలేరు : ప్రభుత్వ భూములను పేదలకు పంచాలనిఇ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తయినా అర్హులైన పేదలకు అందజేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. కొందరు రాజకీయ నాయకులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరు మీద డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మార్చి తాగు, సాగు నీరు అందించాలన్నారు.కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు అయిలి సత్తయ్య, చౌడబోయిన కనకయ్య, పరుశములు, ఆంజనేయులు, రాజు, సరళ, ప్రవీణ్, లింగం పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం



బహుమతులు ప్రదానం చేస్తున్న బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో బజరంగ్ దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు . కార్యక్రమంలో కొండ్రాజు వెంకటేశ్వర్లు, ఎజాజ్, ఎంపీపీ అశోక్, లోకేష్, అజయ్, ప్రభు, జహంగీర్, విక్రమ్, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలో పునర్నిర్మిస్తున్న శ్రీఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ రేణుక నరోత్తమరెడ్డి, బాలప్రసాద్, బాల్‌రాజు, శేఖర్, శ్రీనివాస్, వెంకటేష్, నర్సింహ రెడ్డి, సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, అశోక్, కిషన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత



బాండ్ పేపర్ అందజేస్తున్న దాతలు

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీసు నాగరాజు కుటుంబానికి మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు, కొండాపురం, జామచెట్లబావి గ్రామస్తుల సహకారంతో సమకూర్చిన రూ.60 వేలను ఫిక్స్‌డ్‌డిపాజిట్ జేసి ఆ బాండ్ పేపర్‌ను ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్, గ్రూపు సభ్యులు దబ్బెటి సోంబాబు, వెంకన్న, మత్స్యగిరి, రాంబాబు, మడిపల్లి కిరణ్, కోమటి జనార్దన్, రవి, బాలగోని శ్రీను, కృష్ణ, నర్సయ్య, సోమయ్య, శ్రీను, నీల వెంకన్న, రామనరసయ్య, సాయి, వెంకటయ్య, శ్రీను, అవిశెట్టి కిరణ్ పాల్గొన్నారు.

వరికి మొగి పురుగు

- ఆదిలోనే రైతులకు కష్టాలు
- మారిన వాతావరణ పరిస్థితులతో ఆందోళన



రామన్నపేటలో కాండం తొలుచు పురుగు సోకిన వరిపొలం

రామన్నపేట : యాసంగిలో వరిసాగు చేసిన రైతులకు ఆదిలోనే మొగి పురుగు రూపంలో ముప్పు ముంచుకొచ్చింది.రెండేళ్లుగా వివిధ కారణాలవల్ల నష్టపోయిన రైతులకు ప్రస్తుత యాసంగి సీజన్ ఆదిలోనే మొగిపురుగు (కాండం తొలుచు) దెబ్బతీస్తుంది. ప్రస్తుత వాతావ రణం మొగి పురుగు విజృంభించడానికి అనువైనది కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఇలా..

యాదాద్రి భువనగిరి వ్యవసాయాధారిత జిల్లా. వరితోపాటు పత్తిని అధికంగా సాగు చేస్తుంటారు.మూసీ ఆధారిత ఆసిఫ్‌నహర్, పిల్లాయిపల్లి, బున్యాదిగాని, భీమలింగం, ధర్మారెడ్డిపల్లి, ఏటి కాలువ, శాలిగౌరారం ప్రాజెక్టు కాలువల ద్వారా పొలాలకు సాగు నీరు అందుతుంది. గత ఏడాది వానాకాలంలో కురిసిన వర్షాలకు చెరువులు నిండడంతో భూగర్భజలాలు పెరిగాయి. అనువైన పరిస్థితులు అధికంగా ఉండడంతో రైతులు వరిసాగుపై మొగ్గుచూపారు. ప్రస్తుత యాసంగిలో 2.20లక్షల ఎకరాలలో వరిని సాగు చేయడం జరిగింది. తొంభై శాతంకు పైగా వరినాట్లు పూర్తయ్యాయి.

కలవర పెడుతున్న మొగి పురుగు

భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, భువనగిరి మండలాలలో రైతులు అధికంగా వరిని సాగుచేశారు. ఒక్కో ఎకరాకు రూ.20–25వేల వరకు ఖర్చు చేశారు. పంట కాలపరిమితి 120–140 రోజులు.యాసంగి సీజన్ వరినాట్లు పూర్తయిన వారంరోజుల నుండే మొగిపురుగు వ్యాప్తి చెందడం ప్రారంభమయింది.రైతులు గుళికలు వేసినా ఉధృతి తగ్గడం లేదు.ఆదిలోనే తీవ్ర ప్రభావం చూపుతుంది.గతంలో పొట్టదశలో మాత్రమే వచ్చేది. పై మందులు వాడితే తగ్గేది.

కారణాలు

రైతులు ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేస్తున్నారు. పంట మార్పిడి పద్ధతులను పాటించడం లేదు. పంటమార్పిడి చేయక పోవడం వల్ల ఏటా ఒకే రకమైన మందులు (గుళికలు) వాడడం వల్ల పురుగుల్లో వాటిని తట్టుకునే శక్తి పెరిగి పంటను నాశనం చేస్తున్నాయి.వాతావరణ మార్పులు కూడా మొగి పురుగు ఉధృతికి కారణమని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఉదయం పొగమంచు, పగలు ఎండ, రాత్రి చల్లనిగాలులు ఉండడం పురుగు ఉధృతికి కారణంగా చెబుతున్నారు.రెండు మూడేళ్లుగా రైతులు అధిక దిగుబడుల కోసం హైబ్రిడ్ రకం(ఒకే కర్ర) విత్తనాలను ఉపయోగిస్తున్నారు. హైబ్రిడ్ రకానికి తెగుళ్లను తట్టుకునే శక్తి తక్కువ.వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే మంచి దిగుబడి వస్తుంది.జింక్‌లోపం వల్ల చేను ఎదగడం లేదు.

నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- నారుమడి దశలోనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- నారు తీయడానికి వారంరోజుల ముందు ఎకరాకు 5 కి.గ్రా కార్బోఫిరాన్ గుళికలు చల్లాలి. -
- నాటువేసిన 15 రోజుల వరకు పురుగు దాడి చేయకుండా నిరోధిస్తుంది.
- నాటు వేసిన 15 రోజుల తరువాత 5 నుంచి 6 కి.గ్రా కార్బోఫిరాన్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ చల్లాలి. అదుపులోకి రాకుంటే ఎకరాకు 400 గ్రాముల కార్టాన్ ఫౌడర్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వారం రోజులకే మొగిపురుగు సోకింది

రామన్నపేట శివారులో ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాను. 25 రోజుల క్రితం నాలుగు ఎకరాల్లో నాట్లు వేయించాను. నాటు వేసిన వారం రోజులకే మొగిపురుగు సోకింది. కార్బోఫిరాన్ గుళికలు చల్లిన ఫలితం లేదు. తర్వాత నాటువేసిన రెండెకరాల పొలం పరిస్థితి కూడా అంతే ఉంది.

– కదమంచి రామలింగయ్య, రామన్నపేట

పంట మార్పిడి చేయాలి



ప్రస్తుతం వరికి మొగి పురుగు ప్రభావం ఎక్కువగా ఉన్నది. క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేస్తున్నాం. రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదు. పంట మార్పిడి చేయాలి.

–వెంకన్న, విస్తరణాధికారి, రామన్నపేట

మౌలాలీ–చిల్లా దర్గా అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



దర్గాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : పురాతనమైన మౌలాలీచిల్లా దర్గాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు . ఆదివారం స్థానిక నాయకులతో కలిసి దర్గా పరిసరాలను పరిశీలించారు. దర్గా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ. 20లక్షల వ్యయంతో దర్గాపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం చేస్తానన్నారు. రోడ్డువెంట మొక్కలు నాటించాలని, పెండింగ్ పనులను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఉర్సు ఉత్సవాలలోపు దర్గా మరమ్మతులు పూర్తిచేసి రంగులు వేయించాలన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నీర్నెముల గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌లు ముత్యాల సుజాతరవి, గుత్తా నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ ఆమేర్, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, రాంశివకుమార్, సంతోష్, బొడ్డు అల్లయ్య, నాజర్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, మీర్జా అస్లాంబేగ్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, సరేందర్‌రెడ్డి, ఆవుల శ్రీధర్, క్రిష్ణ, యాదయ్య, సతీష్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సుర్వి సత్తయ్య, శంకరయ్య, ముత్యాల ముత్తయ్య, పర్వతాలు, సుర్వి వెంకన్న, నోముల లింగస్వామి, ఏబూషి యాదయ్య, భిక్షం, సుర్వి సతీష్, నోముల రాములు, పబ్బు ఉషన్, కిష్టయ్య, శంకరయ్య, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పశు మిత్రుల సమస్యలపై స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కల్లూరి మల్లేశం, అధ్యక్షుడిగా వరలక్ష్మి, కార్యదర్శిగా బోడ ఉదయ, భగ్య, ఉపాధ్యక్షులుగా శ్రీలత, కావ్య, లత, స్వప్న, సహాయ కార్యదర్శిలుగా అనిత, శిరీష, మనిష, సంధ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నవనీతలతో పాటు 23 మందితో కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కవిత, అనిత, బబిత, రామనుజ, మమత, జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



భూదాన్‌పోచంపల్లి : స్వామివార్ల కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు



చౌటుప్పల్ : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శ్రీపార్వతీ, పరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను ధరింపజేసి, మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛరణలతో వేదపండితులు కల్యాణాన్ని జరిపించారు. అలాగే ఉదయం శ్రీ శివపంచాయతన యజ్ఞం, రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, రమేశ్, యాదగిరి, సీత కృష్ణ, యాదగిరి, సిద్ధిరాములు, యాదగిరి, బాల్‌నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత, సీత దామోదర్, సీత వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ–బ్రహ్మారాంభ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ వీధుల్లో రథోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గంజి మల్లిఖార్జున్, ఉమ, జనార్ధన్, సత్తయ్య, చంద్రం, కరుణాకర్, జగన్నాధం, బాలరాజు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూర్ : ఆత్మయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996–97 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దాశరధి పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లితండ్రులను, గురువులను, మాతృభూమిని ఎప్పటికీ మరువకూడదన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఖాజాపాష, యాదగిరి, భిక్షపతి, ప్రభాకరశర్మ,అచ్యుతరెడ్డి, క్రిష్ణయ్య, శ్రీరాములు, నారాయణ, ఆరీఫ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని రామకృష్ణ విశ్వ విద్యాలయానికి చెందిన 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన 1996–97వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల ఎట్టమ్మ, పూర్వ విద్యార్థులు తండ బాలకృష్ణగౌడ్, కూరెళ్ల నరసింహ్మ గౌడ్, అనంతల ఉమారెడ్డి, గుండెబోయిన లక్ష్మణ్, మైసయ్య, రవీందర్‌రెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



రామన్నపేట : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

మోత్కూరు : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివా రం మండలంలోని పాలడుగు గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మిక నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తామని, నూలుపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని 4 కేజీల నుంచి 6 కేజీలకు పెంచడమే కాక ప్రతి నెల కార్మికుల ఖాతాలో సబ్సిడీ జమ అయ్యే విధంగా చూస్తామని మునుగోడు ఎన్నికల సందర్భంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూలు, రంగులు, రసాయనాలు, నేసిన బట్టలపై జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత బీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సక్రమంగా కార్మికులకు అందడం లేదని పేర్కొన్నారు. చేనేత బీమా వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని కోరారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వర్క్ షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, జెల్ల గణేష్, జెల్ల వెంకటయ్య, చింతకింది లక్ష్మి, జెల్ల శాంతమ్మ, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల పల్లవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



మోటకొండూర్ : ట్రోఫీ అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చాడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టోర్నీ విజేతగా నిలిచిన వలిగొండ టీంకు రూ.30వేలు,ట్రోఫీ అంజదేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన చాడ టీంకి రూ.20వేలు అందజేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, సర్పంచ్ మల్ల ఎట్టమ్మ, బొట్ల యాదయ్య, జంగారెడ్డి, సిద్దులు, నవీన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : క్రీడల్లో యువత రాణించాలని రామన్నపేట సీఐ మోతీరాం అన్నారు. ఆదివారం మండలంలోని ఎదుల్లగూడెం స్టేజీ వద్ద ఏజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై ప్రభాకర్, క్రీడల నిర్వాహకులు ఎలిమినేటి జంగా రెడ్డి, ఎలిమినేటి మనోజ్ రెడ్డి, మనిత్ రెడ్డి, పాండురంగ రెడ్డి, ఉప సర్పంచ్ బందారు నరేష్, మాజీ ఎంపీటీసీ రమేష్ , జహంగీర్, మల్లేష్, వెంకట్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్, రుస్తాపూర్ గ్రామాల్లో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్ రెడ్డి బ్రహ్మోత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాటమయ్య గుడికి భూమి పూజ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, నాంసాని సత్యనారాయణ, గట్టు తేజస్వి నిఖిల్, రహమత్, ఉపసర్పంచ్ సీతరాజు, భూక్య రవీందర్ నాయక్, కరుణాకర్ రెడ్డి, హరి నాయక్ ,భాస్కర్ నాయక్, బాల్ లింగం ,గంధం నాగరాజు, రఘు పాల్గొన్నారు.

'సీపీఐ నాయకులపై దాడులు చేస్తే సహించేది లేదు'

అడ్డగూడూరు : సీపీఐ నాయకులపై దాడులు చేస్తే సహించేది లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచనపల్లి , బొడ్డుగూడెం గ్రామాలల్లోని సీపీఐ నాయకులపై అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్నార న్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. త్వరలో తుంగతుర్తిలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోతర్‌రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు హరిచంద్ర, చేడె చంద్రయ్య, మండల కార్యదర్శి చేడె బిక్ష, సోలిపురం నాగిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

వలిగొండ : ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉ మార్చి 12వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, సంగిశెట్టి కిష్టఫర్, నర్సయ్య, రాంబాబు, జనార్దన్,రమేష్ గౌడ్, శ్రీనివాస్, చాంద్ పాషా, బంధారపు లింగ స్వామి, సతిరెడ్డి, రవి, మహేష్, నర్సి రెడ్డి, కల్యాని, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అల్లాదుర్గం చైతన్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 46వేల చెక్కును ఆదివారం బీఆర్ఎస్ మండల ప్రదాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీకాంత్, చంద్రశేఖర్, అశోక్, రాజమల్లేశం పాల్గొన్నారు.

రాములు మృతి తీరని లోటు

గుండాల : హమాలీ కార్మికుడు దాయ రాములు మృతి కార్మిక లోకానికి తీరని లోటని సీఐటీయూ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ అన్నారు. ఆదివారం దాయ రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, కొండల్‌రెడ్డి, జోగు కుమార్, కిష్టయ్య, భిక్షంరెడ్డి, బక్కయ్య, నర్సిరెడ్డి ఉన్నా

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో గుర్రం శివరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబానికి రూ.22,500ల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితుతు కానుగు లక్ష్మణ్ గౌడ్, దొమ్మాట చంద్రమౌళి, బుడుమ కుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన మందుల రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కౌన్సిలర్లు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, కూరెళ్ల కుమార స్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కళ్యాణ్ అర క్వింటాళ్ బియ్యం, కుమార స్వామి రూ.2 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో పరమేష్, శ్రీను, ప్రవీణ్, ఇంద్రశేఖర్, రమేష్, సైదులు, రమేష్, నాగరాజు, నాగేష్, సైదులు, ఆనంద్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మోర చంద్రమ్మ కుటుంబానికి ఆదివారం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డిలు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన దాయ రాములు ఆదివారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, అరిగె లక్ష్మణ్, రమేష్, విజయ్‌రెడ్డి, వివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి, ప్రభాకర్, శ్రీశైలం, నాగిరెడ్డి, కృష్టారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

మోత్కూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవకుడు పెండెం కృష్ణకుమార్ శనివారం క్రీడా సమాగ్రితో పాటు పలు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాడూరి అంజయ్య, ఉపాధ్యాయులు రాంప్రసాద్, దుర్గాప్రసాద్, రాంరెడ్డి, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, మంజుల, కవిత, వెంకన్న, ఫరూక్, నిజాం, ప్రవీణ్, అచ్చిరెడ్డి, లత, సైదులు పాల్గొన్నారు.

మాధాపూర్‌లో ఇళ్లు దగ్ధం

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సత్తయ్య ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించడంతో ఇళ్లు దగ్ధమైంది.వివరాల్లోకి వెళ్తే.. సత్తయ్య కుటుంబ సభ్యులు శనివారం ఇంట్లో ని ద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. దీంతో మంటలు ఎగిసిపడ్డాయి. గమనించి సత్తయ్య కుటుంబ సభ్యులు బయటకు వచ్చి కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి మంటలను ఆర్పేశారు. సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

మోత్కూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత జాగృతి యాదాద్రి జిల్లా యూత్ కోకన్వీనర్ సకినాల వివేక్ పటేల్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్కారు వైద్యం వద్దు అనే రోజులు పోయి సర్కారు వైద్యమే కావాలనే విధంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ : వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణలు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని జైకేసారం లో ఆదివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ధనంజి, సాయి, దుర్గాప్రసా ద్, అనిష్, మధు, వినయ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అగ్గిరాములు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు, పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 32 మంది విద్యార్థులకు దాచారం గ్రామానికి చెందిన యువకుడు కర్నె జ్యోతివీరేషం స్టడీ మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా గంగుల రాములు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు గంగుల సత్తయ్య, సిరిపురం హరిప్రసాద్, సిరిపురం రంగయ్యలు దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎల్ఈడీ టీవీని బహూకరించారని తెలిపారు.

రూ.లక్ష విరాళం అందజేత



విరాళం అందచేస్తున్న ఏనుగు సుధాకర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవానికి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ఉత్సాహ పోషకులు ఏనుగు సుధాకర్ రెడ్డి రూ.1లక్ష విరాళాన్ని ఆదివారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అందచేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఏనుగు రాజిరెడ్డి రూ. 51,116లు అందజేశారుఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య పాల్గొన్నారు.